# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 07 ఆగస్టు, 2026 | పేజీలు :08


## ఆపదలో అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### 7 లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ముష్టిపల్లికి చెందిన జడల సునీల్ కుమార్ పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 7,50,000 రూపాయల విలువ గల ఎల్ ఓ సి ను వైద్య ఖర్చుల నిమిత్తం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు

# భావితరాలకు స్ఫూర్తి: కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో చైతన్యంగా మలచడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.సమాజం పట్ల నిబద్ధతతో అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని, ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ దొరికిన జిపిఒ



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పెల్లిపాస్‌బుక్‌లో తప్పుగా నమోదైన పేరును సరిచేసేందుకు రూ.5 వేల లంచం డిమాండ్ చేసిన గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ) ఏసీబీకి చిక్కాడు. అధికారుల కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామ పరిపాలన అధికారి (జీపీఓ) రాజేష్, అదే గ్రామానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి నుంచి రూ.5 వేల లంచం డిమాండ్ చేశాడు. పాస్‌బుక్‌లో తప్పుగా నమోదైన పేరును సరిచేసి ఇవ్వాలంటే ఈ మొత్తం ఇవ్వాలని కోరినట్లు సమాచారం.దీంతో బాధితుడు మల్లేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నారు. నిర్ణీత ప్రదేశంలో రాజేష్ రూ.5 వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే, ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినా లేదా స్వీకరించినా వెంటనే 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

## కార్మికుల వైద్య సేవలపై

# 'సింగరేణి' నిర్లక్ష్యం!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలో, సింగరేణి అనుబంధ మెడికల్ కళాశాలలో కార్మికులు, వారి కుటుంబసభ్యులకు సరైన వైద్య సేవలు అందించే విషయంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం కనబరుస్తున్నదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. గత నలభై ఏళ్లుగా తమ రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు కోట్లాది రూపాయల లాభాలు తెచ్చిన కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదన్నారు. సింగరేణి ఏరియా ఆస్పత్రిలో డయాలిసిస్ బెడ్స్, మిషన్స్ 50 వరకు పెంచాలని, మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులకు ప్రత్యేకంగా 50 ఐ.సి.యు. బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరిఖని, భూపాలపల్లిలో మాత్రమే డయాలిసిస్ యూనిట్లు ఉన్నాయన్నారు. ప్రతిరోజూ బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, 8వ కాలనీ, సెంటినరీ కాలనీల నుంచి వందలాది మంది కిడ్నీ పేషేంట్లు వస్తున్నారన్నారు. వీరికి 5 మెషిన్లు సరిపోవడం లేదన్నారు. 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన యంత్రాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయన్నారు. స్థానిక కాలుష్యంతో కిడ్నీ వ్యాధుల బారినపడి సకాలంలో సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పాత యంత్రాలను మార్చి కొత్త యంత్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి డిఎంఎఫ్‌టి, సీఎస్సాఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా సింగరేణి కార్మికుల ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టాలన్నారు. మెడికల్ కళాశాలలో 50 ఐ.సి.యు. ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

## రాష్ట్రానికి రోల్ మోడల్‌గా చొప్పదండి నియోజకవర్గం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం గంగాధర మండలం మధురానగర్‌లో ప్రభుత్వ స్థలాలను ఆర్డీవో షర్మిలతో కలిసి పరిశీలించారు.మండల కేంద్రంతోపాటు పక్కనే ఉన్న మధురానగర్‌లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రభుత్వ కార్యాలయాల కోసం కేటాయించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

గంగాధర రెవెన్యూ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడివో దమ్మని రాము, ఏపిఎం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ధర్మపురి :** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ధర్మపురి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ (మహిళలు) టీచర్ పోస్టుల భర్తీ కోసం ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురువారం ధర్మపురి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి బి.వాణిశ్రీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ధర్మపురి ప్రాజెక్ట్ పరిధిలోని బీర్పూర్ మండలంలో 6 పోస్టులు,ధర్మపురి మండలంలో 4,సారంగపూర్ మండలంలో 3,వెల్గటూర్,బుగ్గారం,ఎండపెల్లి మండలాలలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 16 అంగన్వాడీ టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.మహిళా అభ్యర్థినులు కనీసం 12 వ తరగతి లేదా సత్సమాన ఉత్తీర్ణత కల్గివుండాలని 17 2026 నాటికి 18 ఏళ్ళు నిండి 35 ఏళ్ళు మించకుండా ఉండాలని అన్నారు.16 పోస్టులలో వివిధ కేటగిరీ పోస్టులకు రిజర్వేషన్ కలిగిఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థినులు దరఖాస్తుతోపాటు గెజిటెడ్ అధికారి అటేస్టేషన్ తో 782026 నుండి 2182026 వరకు ఆన్లైన్ http//wdcw.tg.nic.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని వాణిశ్రీ తెలిపారు.

## అక్షర హైస్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

ప్రజాపక్షం/రామడుగు : తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకైన ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలను మండలంలోని గోపాల్‌రావు పేట అక్షర హైస్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తి శ్రద్ధలతో నెత్తిన బోనాలు ఎత్తుకొని పోతరాజుల, పులి వేషాలతో డాన్స్‌లు చేస్తూ పండుగ వాతావరణాన్ని తలపించారు. బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి బోనం సమర్పించారు. బోనాల ప్రాముఖ్యతను మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి కరస్పాండెంట్ మినుకుల మునీందర్, డైరెక్టర్ రాధ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'సర్' విజయవంతానికి కృషి చేయాలి

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో 'సర్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పని చేయాలని బిజెపి బిఎల్‌ఎ2లను ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంటోని రెడ్డి కోరారు. గురువారం అంతర్గాం మండలంలోని బిఎల్‌ఎ2 లతో ఆయన సమావేశం నిర్వహించారు. బూత్ వారీగా ప్రతి ఓటరు జాబితాను పరిశీలించి అర్హులను నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట కుమారస్వామి, కోడూరి రమేష్, మాడ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్‌తో ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ చర్చలు

ప్రజాపక్షం/గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును కలిశారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల గురించి చర్చించారు.

రామగుండంలో ప్రతిపాదిత 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణం, ఈఎస్‌ఐ ఆస్పత్రి ఏర్పాటు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలతోపాటు పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతులు త్వరగా మంజూరయ్యేలా చూడాలని, నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## వ్యక్తి పై కోతుల దాడి, తీవ్ర గాయాలు

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో కోతుల దాడి రోజురోజుకూ శ్రుతిమించుతోంది. గ్రామంలో గుంపులుగా తిరుగుతున్న కోతులు జనావాసాలపై పడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.గురువారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కుంటల లక్ష్మణ్ పై కోతులు అకస్మాత్తుగా దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో అతనికి చేతి పైన, వీపు భాగంలో తీవ్ర గాయలయ్యాయి.బాధితుడు స్థానిక ప్రాథమిక చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులుఇంట్లోంచి బయటకు రావాలంటేనే భయపడాల్సి వస్తోందని, నిత్యం బాటసారులు,చిన్నారులు, వృద్ధులపై కోతులు దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు, పంచాయతీ యంత్రాంగం స్పందించి, గ్రామంలోని కోతులను వెంటనే పట్టుకుని అడవుల్లో వదిలేయాలని,గ్రామానికి భద్రత కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమ కెరటం ప్రొఫెసర్ జయశంకర్



ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : తెలంగాణ సిద్ధాంత కర్త, మలిదశ తెలంగాణ ఉద్యమ కెరటం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడి మర్రి సోలమన్, రీజనల్ మేనేజర్ బి.రాజు లు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కలలు కని వాటిని సార్థకత చేయడం కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషి చిరస్మరణీయమని ఆ మహానుభావుని ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమం విజయపథంలో నడిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. భూపతి రెడ్డి, పి.మల్లేశం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొని జయశంకర్ సారుకు నివాళులర్పించారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రైతాంగంపై తీవ్ర ప్రభావం



ప్రజాపక్షం / జమ్మికుంట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని గురువారం జమ్మికుంటలో పత్తి రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము ఆందోళన వ్యక్తం చేశారు. ఓవైపు ఎల్‌నినో ప్రభావం మరోవైపు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల ధరలు పెరగడంతో ఇప్పటికే రైతాంగంపై తీవ్ర ఆర్థిక భారం పడిందని ఆయన అన్నారు. పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరగడంతో రైతులు అయోమయ పరిస్థితుల్లో వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్తి దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 11 శాతం దిగుబడి సుంకాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రైతులపై మరో పిడుగులా మారనుందని విమర్శించారు. దిగుమతి సుంకాన్ని తొలగిస్తే విదేశీ పత్తి తక్కువ ధరలకు దేశ మార్కెట్‌లోకి రావడంతో దేశీయ పత్తి ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న సాగు ఖర్చులతో సతమతమవుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం సుంకాన్ని యథావిధిగా కొనసాగించాలని రైతులకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉప సంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక




ప్రజాపక్షం/కొత్తపల్లి: కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత లిటిల్ జీనియస్ విద్యార్థులు అండర్6, అండర్8, అండర్10, అండర్14 విభాగాలలో సత్తాయ చాటి ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలు, ఐదుగురు విద్యార్థులు రజత పతకాలుసాధించి మొదటిసారి తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కవిత ప్రసాద్‌లు తెలిపారు. ఇటీవల నగరంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పోటీలకు అర్హత సాధించారని వీరు ఆగస్టు 7, 8 తేదీలలో హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ అసోసియేషన్ ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనుకర్ రావు, వినోద్ రావు, వియయం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయకర్తలు, వ్యాయమ ఉపాధ్యాయులు, జిలానీ, మహేశ్, సాదుల రజితలు అభినందించారు.

## దళిత సర్పంచ్‌పై బిఆర్‌ఎస్ నాయకుల దాడి హేయమైన చర్య



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండలం నారాయణపూర్ సర్పంచ్ భర్త దీకొండ మధుపై జరిగిన దాడిని గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం మండల ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేవలం ఒక గ్రామ సభలో తీర్మానం చేసినంత మాత్రాన ముంపు గ్రామ సమస్య పరిష్కారం కాదని ఒకవేళ అలా అవకాశం ఉంటే గతంలో ఇక్కడే పుట్టి పెరిగిన రవిశంకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి సర్పంచ్‌పై ఎందుకు ఒత్తిడి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక దళిత సర్పంచ్ గెలిచిన రోజు నుంచి బిఆర్‌ఎస్ నాయకులు ఓర్వలేక అక్కడి ప్రజలను రెచ్చగొడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. దళితులు సర్పంచులు కావద్దా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే నారాయణపూర్ రిజర్వాయర్ పనులు 90 శాతం జరిగాయని గత బిఆర్‌ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఏం చేయకపోతే తామే అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ మళ్లీ గెలిచాక మిగతా పనులను పూర్తి చేయడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా నారాయణపూర్ గ్రామానికి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయించి పనులు చేస్తుంటే బిఆర్‌ఎస్ నాయకులు కాళ్లల్లో కట్టెలు పెట్టడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో అనేకమార్లు నారాయణపూర్ ప్రస్తావన తీసుకొచ్చి మంత్రులతో పలుమార్లు మాట్లాడి నారాయణపూర్ చెరువు పనులు చేస్తుంటే బిఆర్‌ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ నాయకులు తమ తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో మరోమారు ఇలాంటి దాడులు జరిగితే చూస్తు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రోమాల రమేశ్, మాడీ జడ్పీటీసి గునుకొండ బాబు, సర్పంచ్‌లు పడాల భాగ్యలక్ష్మి రాజన్న, వేముల భాస్కర్, దాసరి శంకరయ్య, రాచమల్ల రవి, బాసవేని శ్రీనివాస్, కోలేపాక కవిత మల్లేశ్, బీర్ల ఆనంద్, గుండవేని లావణ్య తిరుపతి, చిందం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్తపురం తిరుపతి, దాతు అంజి, పెంచాల చందు, కదారి కుమార స్వామి, కముటం శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సర్పంచులు

ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం గ్రామాల అభివృద్ధి సమీక్ష సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘించారని శంకరపట్నం మండలంలోని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొయ్యడ పరుశరాములు ఆధ్వర్యంలో గురువారం బిఆర్‌ఎస్, బిజెపి సర్పంచులు జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 5న మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గత నెల 28న మండలంలోని 27 గ్రామ సర్పంచులకు నోటీసులు పంపించారు.బుధవారం మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించగా ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ సహకార సంఘాల చైర్మెన్‌లను వేదిక పైన కూర్చోబెట్టి సమీక్ష నిర్వహించే బాధ్యతలు అప్పగించి సర్పంచులను అవమానపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన పాల్పడి సర్పంచులను అవమానపరిచిన జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి ,ఎంపీడీవో అనిత,ఎంపీఓ ప్రభాకర్‌లపై చర్యలు తీసుకోవాలని సర్పంచులు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## జయశంకర్ సార్ పోరాటం చిరస్మరణీయం

ప్రజాపక్షం/కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాటం చిరస్మరణీయమని.. ఆయన ఆశయాలు, అందించిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ స్వామి, ఆర్డీవో షర్మిల, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకులో గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/గన్నేరువరం : గన్నేరువరం మండలం రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజీ వద్ద ఉన్న ఎస్బీఐ బ్యాంకులో ఒక వ్యక్తి గుండెపోటుతో మరణించిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. జంగపల్లి గ్రామానికి చెందిన అనుమండ్ల బాలయ్య (55) డబ్బులు జమ చేయడానికి బ్యాంకుకు వచ్చి లావాదేవీలు నిర్వహించే క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయాడు. గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా కళ్ల ముందే వ్యక్తి మృతి చెందడంతో బ్యాంకు సిబ్బందితోపాటు ఖాతాదారులు కంగుతిన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/జమ్మికుంట : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఈ సందర్భంగా ప్రొ.జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా మార్గనిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలకపాత్ర పోశించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్, పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రజాపక్షం/జమ్మికుంట : మండలంలోని కోరపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని తెలిపారు. 6 నెలలు నిండిన తర్వాత అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రవీందర్, ఆశాలు ఇంద్ర, సంధ్య, అంగన్వాడీ టీచర్లు రమ, భాగ్య, రజిత గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ఆచరించాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీరాములు పిలుపునిచ్చారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు,బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్తి భారత్ పోస్టర్ ఆవిష్కరణ,ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని,ఆయన ఆశయాలు,సిద్ధాంతాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్తి భారత్ (డ్రగ్స్ రహిత భారత్) పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ మేరకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి నషా ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాల్లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, సిపిఓ రవీందర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం అని బుగ్గ రాజేశ్వరతండా గ్రామ సర్పంచ్ తిరుపతి నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా పిల్లలకు పౌష్టికాహార పదార్థాలు బాలామృతంతో పాటు పాలు గుడ్లు గర్భిణులకు అందించాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వినోద, ఉపసర్పంచ్ లాస్య, కార్యదర్శి సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆశావర్కర్లు, గర్భిణులు ఉన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/కోరుట్ల: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత,మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర,వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్,జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్,కమిషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన పోరాటం, అందించిన సిద్ధాంతాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయన దిక్సూచిగా నిలిచారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,డిప్యూటీ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్,రెవెన్యూ ఆఫీసర్,సానిటరీ ఇన్స్పెక్టర్లు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రతి నీటి చుక్క కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జలసిరి కార్యక్రమం పై గ్రామ సభను గురువారం నిర్వహించారు. ప్రభుత్వం భూగర్భ జలాల పెంపు కోసం ప్రవేశపెట్టిన జలసిరి ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరు బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని సంరక్షించాలని, ప్రతి ఇంటి వద్ద పాఠశాలలు కార్యాలయాల వద్ద ఇంకుడు గుంతలు కమ్యూనిటీ సోక్స్ నిర్మించడం ద్వారా నీరు ఇంకి భూగర్భజలాలు పెరుగుతాయని సూచించారు. గ్రామంలో మంచినీటి బావులచెట్టు కంచె ఏర్పాటు చేయాలని, గ్రామంలో దోమల బెడద పందుల బెడద, నర్సరీ దారి ఆక్రమణ వంటి సమస్యను పరిష్కరించాలని చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి పాలకవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, ఏఎస్ఐ లక్ష్మయ్య, శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, రమేష్ ఏనుగు లక్ష్మి ,అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్



ప్రజాపక్షం/రామగిరి : సుమారు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ గుర్తు ఉండిపోయే వ్యక్తి తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.గురువారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఉద్యమం కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, అలీగఢ్ విశ్వవిద్యాలయాల్లో ఆర్థిక శాస్త్రంలో విద్యనభ్యసించి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందారని,కాకతీయ విశ్వవిద్యాలయం లో ప్రొఫెసర్, ప్రిన్సిపాల్, వైస్ ఛాన్స్లర్ గా ఉన్నత పదవులను నిర్వహించారని, విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతూ 1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారని, 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్ఆర్సి కమిషన్ ముందు తెలంగాణ గలాన్ని వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి,కోట రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రామ్మోహన్, సత్య నారాయణ,రాజారెడ్డి, బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, సురేశ్,అప్సర్ పాషా, రవిచరణ్, పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో లేని విత్తనపు వడ్లు



ప్రజాపక్షం /ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారిణికి వరి విత్తనాలు ఫెర్టిలైజర్ షాపుల్లో రైతులకు అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలోగురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇది ఒక ముస్తాబాద్ మండలంలోనే కాదని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా కూడా విత్తనపు వడ్లు అందుబాటులో లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమనేది వీరు చేసే చేష్టల ద్వారా ప్రజలందరికీ తెలుస్తుందని రైతులకు విత్తనపు వడ్లు అందుబాటులో లేకుండా, పంట వేయకుండా చూస్తే ఎరువుల కొరకు గానీ, పంట కొనుగోలు కొరకు గాని ప్రభుత్వంపై ఒత్తిడి లేకుండా ఉంటుందని ఇలా ఆదిలోనే రైతుగొంతు కోసే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కారు చేస్తుందని దుయ్యబట్టారు. వర్షాలు పడి నీళ్ల వస్తున్నాగాని ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, బబ్బెర్లు పెట్టుకోవాలని అధికారుల ద్వారా రైతులకు చెప్పడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. కేసీఆర్ హయాంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రాజులు చేస్తే, ఈ ప్రభుత్వం రైతులను ముప్పతిప్పలు పెడుతూ ఆగం చేస్తుందని అన్నారు. వచ్చే రెండుమూడు రోజుల్లో షాపుల్లో వడ్లను అందుబాటులో ఉంచకుంటే రైతుల పక్షాన ఉద్యమించడానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమవుతుందని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, యూత్ పట్టణ అధ్యక్షులు మిరుదొడ్డి యాదగిరి, సుంచు గణేష్, వెంకటేష్, రైతులు రేసు కిషన్, నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాల పరిధిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటల మీదుగా 11 కేవీ విద్యుత్ లైన్లు వెళ్తుండడంతో రైతులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఏ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున,తక్షణమే ఆ విద్యుత్ లైన్లను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.

**ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి :** ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ అమరేందర్ రావు దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో మండల ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి కలెక్టర్ వివరించారు.గత రెండు రోజులుగా రామగిరి మండలం డాక్టర్ ఇన్‌చార్జిగా వస్తున్నప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. ముత్తారానికి తక్షణమే రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని కలెక్టర్ ని కోరారు.

**పదేళ్లుగా చెరువుల మరమ్మతులు శూన్యం :** గత పదేళ్ల క్రితం తెగిపోయిన పలు గ్రామాల్లోని చెరువులు ఇప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదని,దీంతో నీరు వృథాగా పోతోందని సర్పంచులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.వీటితో పాటు గ్రామాల్లో నెలకొన్న మరికొన్ని స్థానిక సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రాలు సమర్పించారు. స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఓడేడ్, ముత్తారం రోడ్డుపై వ్యర్థాల కలకలం

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం ఓడేడ్ ప్రధాన రహదారిపై గత కొన్ని రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు తెల్లవారుజామున 3 నుండి 4 గంటల మధ్య ప్లాస్టిక్ కవర్లలో పాడైపోయిన నిత్యవసర వ్యర్థాలను పడేస్తున్నారు.ఈ తెల్లటి మూటలను చూసి వాహనదారులు,ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. రోడ్డుపై ఉన్న ఈ కవర్లను పక్కకు నెట్టేయడంతో,అవి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి చేరి భూమి కలుషితమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం జరిగే ఈ ఘటనపై పోలీసులు, పంచాయతీ అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే ఈ రహదారిపై ప్రత్యేక నిఘా పెట్టి,వ్యర్థాలు పడేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఊట్ల చరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవజాత శిశువులకు తల్లి పాలు అమృతం లాంటివని,బిడ్డ భవిష్యత్తుకు అవి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.ప్రతి తల్లి కూడా తమ బిడ్డకు తప్పనిసరిగా తల్లి పాలు అందించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మల్యాల శోభ,స్థానిక ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,ఆశా వర్కర్ కోటగిరి జ్యోష్న,విలేజ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సంగెం పద్మ,పలువురు బాలింతలు,గర్భిణీ స్త్రీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం/పాలకుర్తి: పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీన ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో యూనివర్సల్ ఐఐటిజెఈఈ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గుండ అనురాగ్ 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 7వ తేదీన హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో అనురాగ్ పాల్గొంటున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. గురువారం పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్,సయ్యద్ అఫ్జల్, విద్యార్థి అనురాగ్‌ను అభినందించారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/వీర్నపల్లి: మండల కేంద్రంలోని కంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు తెలంగాణ సాధన కోసం చేసిన త్యాగాలను, "నీళ్లు, నిధులు,నియామకాలు" నినాదాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అలాగే మండల కేంద్రంలోని వన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తగరొండ సాయిలు ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంచర్ల గ్రామానికి రాత్రి బస్సు నడపాలి

ప్రజాపక్షం/వీర్నపల్లి: మండల కేంద్రంలోని కంచర్ల గ్రామానికి రాత్రి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ సామల్ల దేవరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు గురువారం వినతి పత్రం అందించారు. రాత్రి బస్సులు లేక విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్‌తో పాటు మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా డిపో మేనేజర్‌కు వివరించారు. వినతి పత్రాన్ని అందుకున్న డిపో మేనేజర్ రేపటి నుండి సిరిసిల్ల నుండి వన్‌పల్లి వెళ్లే రాత్రి బస్సును కంచర్ల మీదుగా నడుపుతామని హామీ ఇచ్చారు.

# దొంగతనం కేసుల ఛేదన, కన్విక్షన్ రేటు పెంపుపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పారదర్శక, జవాబుదారీతనం కలిగిన సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని రాజన్న జోన్ 3 డిజిపి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా పోలీసింగ్ వ్యవస్థ,శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సైబర్ నేరాల నివారణ, పెండింగ్ కేసుల పురోగతి, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయ పరిసరాలు, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, డిజిటల్ డేటా నిర్వహణ, సాంకేతిక వినియోగంపై ఆరా తీశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందనతో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిజిపి అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. నమోదయ్యే ప్రతి కేసును సీసీటీఎన్ఎస్ లో నిర్దేశిత సమయంలోనే నమోదు చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ గణేష్ తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గురువారం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.గతంలో తహసిల్దార్ ఆఫీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుండేదని,ఇటీవలే తాజాగా ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందని, దీంతో ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఎంపీడీవో సిహెచ్ గణేష్ సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ, హిస్టరీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలి

**ప్రజాపక్షం/జగిత్యాల :** శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి విఘాతం కలగకుండా రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లలో ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో రౌడీ,హిస్టరీ,సస్పెక్ట్ షీట్ల నిర్వహణ, తరుచూ నేరాలకు పాల్పడే వ్యక్తులపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లలో ఉన్న వ్యక్తుల ప్రవర్తన, కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాత నేరస్తులు తిరిగి నేరాలకు పాల్పడకుండా వారిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని,ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, అల్లర్లులో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, సీఐలు కరుణాకర్, సుధాకర్, రామ్ నరసింహారెడ్డి,రాజ్ కుమార్,సురేష్‌బాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గుంజపడుగు గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజపడుగు గ్రామంలో ఫై అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మండల రెవెన్యూ శాఖ సిబ్బంది ఆర్ఐ బాపు రెడ్డి,జీపీఓ కిషన్,మండల రెవెన్యూ శాఖ సిబ్బందితో కలిసి గ్రామంలోని ఇళ్లను గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానాస్పద ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రజలకు పంపిణీ చేసే బియ్యాన్ని ఎవరూ ఇండ్లలో అక్రమంగా నిల్వ ఉంచరాదని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని తెలిపారు.ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు గ్రామంలో ఎవరైనా పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా రెవెన్యూ అధికారులకు తెలియజేసి సహకరించాలని కోరారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో ఘణంగా తల్లి పాలు వారోత్సవాలు

**ప్రజాపక్షం/బీర్పూర్:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కొల్వాయి కండ్లపెల్లి గ్రామాలలో తల్లి పాల వారోత్సవాలు, చిన్నారులకు అన్నప్రాసన, 5 నెలల గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంలు సూపర్ వైజర్ శైలజ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2 నుండి 7 వరకు నిర్వహిస్తున్నా కార్యక్రమాలను పురస్కరించుకొని బీర పూర్ మండలం లోని కొల్వాయి కండ్లపెల్లి గ్రామాలలో తల్లి పాలు వారోత్సవాల అవగాహన లో ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తూ, పుట్టిన గంట లోపు ఇచ్చే మొదటి పాలు బిడ్డకు మొదటి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,దీనివల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుందని సూచించారు.6 నెలల తరువాత పిల్లలకు అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం తప్పనిసరిగా తినిపించాలని, అందులో ఐరన్, విటమిన్లు, మినరల్స్ ఉంటాయని అన్నారు. ఆకుకూరలు, అయోడిన్, పప్పుధాన్యాలు గర్భిణులు, బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్ రంగు లక్ష్మణ్ వార్డ్ మెంబర్ నరేష్ పంచాయతీ కార్యదర్శి జోష్నా, ఎమ్మెల్ హెచ్ పి కే రాహుల్ శర్మ, ఏ ఎన్ ఎం మంగ, జయ,ఆశ రజిత, కృష్ణవేణి, రేణుక లక్ష్మి , పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల యూనిట్ పనుల పరిశీలన

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రం లో ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ (పీడబ్ల్యూఎంయూ) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు.పనులను నాణ్యతతో పాటు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ,వర్గీకరణ,రీసైక్లింగ్‌కు ఈ యూనిట్ ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం మానాల లో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీలించి మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి మహిళా సంఘాల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఈ పిఆర్ లక్ష్మణ్ రావు, ఎంపిడివో స్వాతి,తహసీల్దార్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ లు,మహిళా సంఘం సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాంభద్రునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్ రావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గురువారం రాంభద్రునిపల్లిలోని రాజేశ్వర్ రావు స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని నాయకులు అడిగి తెలుసుకున్నారు.అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుంటారని వారు ఆకాంక్షించారు.ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అవసరమైతే హైదరాబాద్ వంటి నగరాల్లో మెరుగైన వైద్య చికిత్సలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయ భాస్కర్, అంజి నాయక్, తవుటు లావణ్య గంగాధర్, కిషన్, శ్రీకాంత్, వెంగళాయిపేట ఉప సర్పంచ్ కుంచె రాజేందర్,నంచర్ల మాజీ సర్పంచ్ కొత్త శ్రీనివాస్, తోట విష్ణు, పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ ఏడో తరగతి విద్యార్థిని అదృశ్యం

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న మధ్యప్రదేశ్ నుంచి వలస వచ్చి జగిత్యాలలో ఉంటున్న కుటుంబానికి చెందిన బాలిక బుధవారం మధ్యాహ్నం నుంచి అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేస్తోంది. విద్యార్థిని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. బాలిక అదృశ్యమయ్యే ముందు తన పాఠశాల బ్యాగ్‌లోని పుస్తకాల మధ్య ఒక లేఖను ఉంచి వెళ్లినట్లు సమాచారం.ఆ లేఖలో తాను మధ్యప్రదేశ్‌కు వెళ్తున్నట్లు పేర్కొన్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో తల్లిదండ్రులు తనకు ఇష్టం లేని పెళ్లి చేయాలని చూస్తున్నారని ఆ బాలిక గత కొంతకాలంగా తన స్నేహితులతో ఆవేదన వ్యక్తం చేసేదని తోటి విద్యార్థులు చెబుతున్నారు. బాలిక అదృశ్యం విషయం తెలిసిన వెంటనే పాఠశాల యాజమాన్యం కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు ప్రారంభించిన జగిత్యాల రూరల్ పోలీసులు బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.ఈ ఘటన విద్యార్థుల భద్రత, బాలికల సంక్షేమం, బాల్య వివాహాలపై అవగాహన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే బాలిక అదృశ్యానికి గల అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు పూర్తి చేసిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## మోడల్ స్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన: ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

**ప్రజా పక్షం/ కోనరావుపేట / వేములవాడ:** కోనరావుపేట మండలంలోని మోడల్ స్కూల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సురక్షిత డిజిటల్ వినియోగాన్ని వారికి వివరించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఘనంగా బోనాల జాతర

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవారి వేషధారణలో నిర్వహించిన ప్రదర్శనలు,పులివేషాలతో చేసిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి చిన్నారులు ప్రదర్శించిన కళారూపాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తూ అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సహకరించిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరి చరణ్ రావు,రజిత రావు, మౌనిక రావు, సుమన్ రావు,హరిచరణ్ ,తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గ్రామ సభలతో గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన సాధ్యం

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామసభ,మహిళా సభ,జలసిరి గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథిగా జగిత్యాల రూరల్ ఎంపీడీఓ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎంపీడీఓ రమాదేవి అన్నారు.ఈ గ్రామసభలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, మహిళా సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడే జలసిరి ఇంకుడు గుంతల నిర్మాణం యొక్క ప్రాముఖ్యతపై గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించడం జరిగిందని జగిత్యాల రూరల్ ఎంపీడీఓ రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల స్థాయి శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని పిప్రి గ్రామంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సర్పంచ్ అరిగెల జనార్ధన్, ఉపసర్పంచ్ రంజిత్ అలియాస్ జెమ్స్ గురువారం పరిశీలించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మాట్లాడారు. విద్యార్థులకు రాగిజావతో పాటు మధ్యాహ్న భోజనం జీరా రైస్, వెజిటేబుల్ బిర్యానితో సహా చారు భోజనం తిన్నామన్నారు. వీడీసీ సభ్యులు పల్లె శ్రీనివాస్, స్వామి రాజు, గంగారాం, జితేందర్, కారోబార్ ముత్తెన్న పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న వృక్షశాస్త్రం జూనియర్ లెక్చరర్ పోస్టు భర్తికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.గంగాశంకర్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ, బి.ఎడ్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేయగోరు వారు తమ విద్యా అర్హతల పత్రాలు, ఆధార్ కార్డ్, బయోడెటాతో నేరుగా కళాశాల కార్యాలయంలో ఈ నెల 8వ తేదిలోగా సమర్పించాలని కోరారు. అభ్యర్థుల ఎంపిక డెమో ఆధారంగా ఉంటుందని, మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

## ఈ నెలాఖరులో లిఫ్ట్ పనులన్ని పూర్తి కావలి

### ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని బోంకన్‌పల్లి, ముల్లంగి గ్రామాల పరిధిలోని లిఫ్ట్ వాటర్ రీచార్జి పనులను ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లిఫ్ట్ వాటర్ రీచార్జితో దాదాపు 1000 ఎకరాలకు సాగునీరందటంతో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ నెలాఖరులో ఈ లిఫ్ట్ ద్వారా వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ లిఫ్ట్ ద్వారా పారే కాలువలన్ని బాగు చేసుకోవాలని రైతులను కోరారు. తన వంతు సహాయ సహకారాలను తెలిపారు. కార్యక్రమంలో ముల్లంగి సర్పంచ్ ధర్మపతి నూతల శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అత్యాధునిక ఫీచర్‌తో మారుతి వాహనాలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** అత్యాధునిక ఫీచర్లతో తయారవుతున్న మారుతి వాహనాలను వినియోగదారులు కొనుగోలు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి అన్నారు. గురువారం భీమ్‌గల్‌లోని వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మారుతి సుజుకి అరేనా షోరూమ్‌లో నూతన మారుతి బ్రెజ్జా వాహనాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు అత్యాధునిక ఫీచర్లతో కూడిన సుపీరియర్ టర్బో బూస్టర్‌జెట్ ఇంజన్, ఆకర్షణీయమైన డిజైన్, మెరుగైన భద్రతా సదుపాయాలు, అత్యుత్తమ పని తీరు కలిగిన న్యూబ్రెజ్జాను పరిచయం చేయటం జరుగుతుందని షోరూం నిర్వాహకులు పేర్కొన్నారు. వాహనంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకునే వినియోగదారులు, కారును ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే ఆసక్తి గల ప్రజలు షోరూం సందర్శించాలని నిర్వాహకులు కోరారు.

## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించటమే టివియువి లక్ష్యం

**పజాపక్షం/నిజామాబాద్ :** విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించటమే టివియువి లక్ష్యమని టివియువి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి)దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా అకాడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రధానోత్సవం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ విద్యాసంస్థలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అకాడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆవిర్భావం, గత పదేళ్లుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యఅతిథి డాక్టర్ కవితారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం తప్పకుండా సాధించగలరన్నారు. డీఐఓ రవికుమార్ మాట్లాడుతూ చదువును ఇష్టపడి కష్టపడితే విజయం స్వంతమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్




రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ టివియువి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమిక్ ఎ క్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. టివియువి దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్‌లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ ఆశనారాయణ, రామావత్ లాలొసింగ్, విశ్వతేజస్,నవీన్, కావ్య, అజయ్, వేణు, సుభాష్, నిశ్వంత్, బన్ని, జస్వంత్, రాజేష్ పాల్గొన్నారు.

## అబద్ధాలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది

### మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చేసిన అబద్ధపు అసత్య ఆరోపణలను మండల బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కేసీఆర్ కాలనీ వద్ద మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొన్కంటి నర్సయ్య మాట్లాడుతూ అబద్ధాలు ఆడటంలో రేవంత్‌రెడ్డిని మహేష్‌కుమార్‌గౌడ్ మించిపోయారన్నారు. కాంగ్రెస్‌ది ప్రజామర్క్ పాలన కాదు ప్రజా కంఠక పాలనా ప్రజావ్యతిరేక పాలన అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో మూడు నెలల్లో ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామని మహేష్‌కుమార్‌గౌడ్ ప్రజలకు హామీనిచ్చారని గుర్తు చేశారు. కానీ ఆరు నెలలు దాటినా పనుల్ల చెప్పుకోదగ్గ పురోగతి లేదని,ప్రజలకిచ్చిన మాట తప్పి ఇప్పుడు అబద్ధాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు.భీమ్‌గల్‌కు కోర్టును తీసుకరావటంలో మహేష్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమేయం ఏమి లేదని, గెస్ట్‌హౌస్‌తో సామాన్య ప్రజలకు ఒరిగేదేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోని నాలుగు లక్షల కోట్ల



అప్పులు చేస్తూ ప్రజలకు చూపించడానికి ఒక్క ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, అభివృద్ధి కంటే ఢిల్లీ పెద్దలకు మూటలను మోస్తూ సంతోషపెట్టడంపైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. అధికార మత్తులో ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయిన కాంగ్రెస్ నాయకులు , అబద్ధాలతో ప్రజలను ఎంతకాలం మోసం చేయలేరన్నారు. సునీల్‌రెడ్డి ఇప్పటికైనా ప్రశాంత్‌రెడ్డిని విమర్శించటం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మొయిజ్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ భగత్, జాగిర్యాల్ సర్పంచ్ గడాల ప్రసాద్, ప్రవీన్, రాములు, రాజమల్లు, సుర్జిల్, లింబాద్రి, సతీష్, నర్సింహ, గంగాధర్, రాజు, రామకృష్ణ, రాజునాయక్, దీక్షిత్, ప్రవీన్, రాజేష్, రహమాన్ జీసన్ పాల్గొన్నారు.

## ఇంటర్వెన్షన్ రేడియాలజీ ఆధునిక వైద్యంలో ఒక విభాగం

### ఆధునిక వైద్యంలో పిన్‌హోల్ విప్లవం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇంటర్వెన్షన్ రేడియాలజీ అనేది ఆధునిక వైద్యంలో ఒక ప్రత్యేక విభాగమని, అతి తక్కువ కోతతో కూడిన చికిత్స పద్ధతుల కోసం ఇంటర్వెన్షన్ రేడియాలజిస్ట్‌ను సంప్రదించవచ్చని ఇంటర్వెన్షనల్, న్యూరో రేడియాలజిస్ట్ డాక్టర్ మనీషా జోషి అన్నారు. గురువారం నగరంలోని యశోధ సెంటర్‌లో సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ డాక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించి ఇంటర్వెన్షన్ రేడియాలజి అంటే ఏమిటీ' అనే విషయంపై వివరించారు. ఆధునిక వైద్యంలో పిన్ హోల్ విప్లవమని, ఇంటర్వెన్షన్ రేడియాలజి అనేది ఆధునిక వైద్యంలో ఒక ప్రత్యేక విభాగమని, ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా రక్తనాళాలకు సంబంధించిన సమస్యలకు, శరీరంలో అతి తక్కువ కోతతో చేసే చికిత్స విధానాలతో వ్యవహరిస్తుందన్నారు. ఇది చర్మాన్ని కోయకుండా వ్యాధులకు చికిత్స చేయడానికి ఎక్స్‌రేలు, యాంజియోగ్రఫీ, సిటీ స్కాన్, యుఎస్‌జి, ఎంఆర్ఐ మొదలైన రేడియాలజికల్ ఇమేజింగ్ పద్ధతులను ఉపయోగిస్తుందన్నారు. ఈ చికిత్సలు శరీరంపై ఎలాంటి పెద్ద కోత లేదా మచ్చ లేకుండా ఒక చిన్న సూది రంధ్రంతో చేస్తారన్నారు. మెదడులోని రక్తనాళాలు అడ్డుపడటంతో ఒక వ్యక్తికి బ్రెయిన్ 'స్ట్రోక్' రావచ్చని, దీంతో పక్షవాతం, మాట కోల్పోవటం లేదా కోమా కూడా సంభవించవచ్చన్నారు. మెదడులోని రక్తనాళాలలో ఏర్పడిన ఈ అడ్డంకులను మెకానికల్ థ్రాంబెక్టమీ అనే అతి తక్కువ కోతతో చేసే ఇంటర్వెన్షన్ రేడియాలజీ విధానంతో కొన్నిసార్లు యాంజియోప్లాస్టీ, బ్రెయిన్ రక్తనాళాలకు స్టెంటింగ్ చేయడం ద్వారా తొలగించవచ్చన్నారు. అదేవిధంగా కొన్నిసార్లు మెదడులోని రక్తనాళాలు ఉబ్బి దానిని 'అన్యూరిజం' అని పిలుస్తారు. ఇది పగిలిపోయి మెదడులో ప్రాణాంతక రక్తస్రావానికి కారణం కావచ్చని, ప్రాణాంతక రక్తస్రావాన్ని నివారించడానికి, కాయిలింగ్ స్టెంటింగ్ వంటి ఇంటర్వెన్షన్ రేడియాలజీ పద్ధతుల సాయంతో ఈ అనూరిజమ్‌లకు మరమ్మతు చేసి చికిత్స చేయవచ్చన్నారు.

## ప్రజలు సంచరించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రమాదకర ప్రాంతాల వద్ద ప్రజలు సంచరించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలని సీపీ సాయిచైతన్య అధికారులను ఆదేశించారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో సిరికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామశివారులోని చెరువు కట్టకు భారీగా భుంగ పడటంతో చెరువు కట్ట తెగిపోయి, చెరువులోని నీరు పూర్తిగా బయటకు వెళ్లిపోయింది. ఈ ఘటనతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సీపీ సాయిచైతన్య సంఘటన స్థలాన్ని గురువారం సందర్శించి చెరువు కట్ట పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు కట్ట తెగిపోవటానికి గలకారణాలు, నీటి ప్రవాహం, జరిగిన నష్టం, సమీప గ్రామాలపై ప్రభావం,ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటన అనంతరం పోలీసులు అప్రమత్తమై స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అవసరమైన చోట బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు పికెట్లను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రవాహాలున్న ప్రాంతాలకు ప్రజలు వెళ్లరాదని, పంపవద్దని సూచించారు.

## నిఘా నేత్రం నీడలో నేరడిగొండ ప్రధాన కూడళ్లు

**ప్రజాపక్షం/ నేరడిగొండః** ప్రజల భద్రత, నేరాల నియంత్రణే లక్ష్యంగా నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, మార్కెట్ ప్రాంతాల్లో సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, గొడవలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టవచ్చన్నారు. మహిళలు, విద్యార్థులు, వృద్ధుల రక్షణకు ఇవి ఎంతో దోహదపడతాయని, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పోలీసుల దర్యాప్తునకు నిఘా నేత్రాలు కీలక ఆధారంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోతి గులాబ్ సింగ్, సామాజిక కార్యకర్త సబ్లె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పాదయాత్ర

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ :** సిపిఐ జాతీయ పిలుపు మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇచ్చోడ మండలంలో గురువారం ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి కళ్లేపల్లి గంగయ్య ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ఈ యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.విలాస్, జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొని మాట్లాడారు. బిజెపి ఇచ్చిన ఉద్యోగాలు, ఇళ్ల హామీలను నెరవేర్చకుండా కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. కేంద్రం సమస్యలను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1న ఢిల్లీలో ఆందోళన చేపడతామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు మారుతి, సంతోష్, లక్ష్మీ రాజు, దినేష్ పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ 92వ జయంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర సాధన సాధన సాకారమయ్యేది కాదని బీసీ సంఘం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆత్మగౌరవ పోరాట పథ నిర్దేశకుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తాలోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయన నిస్వార్థ సేవలను, తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సైద్ధాంతిక భరోసాను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, వారి సిద్ధాంతమే లేకుంటే తెలంగాణ సాధ్యమయ్యేది కాదని జయశంకర్ సార్ ఒక బీసీ బిడ్డ అయినందుకు గర్వపడుతున్నామని జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన 1200 మంది వీరుల్లో సింహభాగం బీసీలే అని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్‌తో పాటు ఆకుల ప్రసాద్, అపర్ణ, చంద్రకాంత్, శ్రీనివాస్, నర్సయ్య, రేఖ, అనిల్, సత్యనారాయణ, సదానంద్ పాల్గొన్నారు.

## మైలారం పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం మైలారం గ్రామ ప్రాథమిక పాఠశాలకు రూ.5 వేల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. మైలారం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి కోలా టైటస్ (అమెరికా) వారికి పదోన్నతి వచ్చిన సందర్భంగా రూ.5 వేల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ పాఠశాలకు బహుకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కావ్య మధు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్ సునీత, ఎస్‌జిటియు మండల అధ్యక్షులు న్యావనంది గంగాధర్, గోవర్ధన్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు కోల సువార్త, విక్టోరియా పాల్గొన్నారు.

## ఎఆర్‌పి క్యాంప్‌లో విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామ సర్పంచ్ పురమల్ల వినోద్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఆయన గ్రామ యువకులతో కలిసి పాఠశాల విద్యార్థులకు భోజనం చేయడానికి అవసరమైన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థలకు ప్లేట్లు అందచేసిన అనంతరం సర్పంచ్ వినోద్ కుమార్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు.

## రాజకీయ విమర్శలకే పరిమితమా

ప్రజాపక్షం /రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారాన్ని విస్మరించి నాయకులు కేవలం రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకే పరిమితమవుతున్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అధ్వానంగా ఉన్న రహదారులు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, వెలగని వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యలతో స్థానికులు నిత్యం తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికార పార్టీ, స్థానిక పాలకవర్గం నడుమ సాగుతున్న ఈ రాజకీయ పోరు వల్ల పట్టణానికి ఒరిగే ప్రయోజనమేమీ లేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి అభివృద్ధి పనులపై దృష్టి సారించకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాపక్షం /కౌటాల : ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మడావి సంతోష్ కోరారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం ఏర్పడిన తుడుం దెబ్బ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆదివాసుల సంక్షేమానికి చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సిడాం సురేష్, నాయకులు ఆత్రం సత్తయ్య, పరిచాకే బందు, మడావి బాబు రావు, తలాండి దిలీప్, వీర్గండి, తుమ్మిడిహేటి గ్రామాల ఆదివాసులు పాల్గొన్నారు.

### ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలి

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ

ప్రజాపక్షం / హాజీపూర్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ సూచించారు. హాజీపూర్ మండలం గుడిపేటలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను గురువారం ఆయన సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలకు క్రమశిక్షణతో సన్నద్ధం కావాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రజాపక్షం / మందమర్రి : మొక్కలు నాటి సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సూచించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఆధ్వర్యంలో గురువారం 16వ వార్డులో 100 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్‌తో పాటు లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల గౌతం చారి, డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ రావు, పోలు శ్రీను మాట్లాడారు. ఈ ఏడాది వర్ష ప్రభావం తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కల పెంపకం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న 14 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిల బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా గురువారం మంచిర్యాల పట్టణంలో విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి నిర్వహించిన నిరసనలో బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండె, బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థులు, తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏతం శివకృష్ణ, బొలిశెట్టి అశ్విన్, దుర్గం అశోక్, తుల ఆంజనేయులు, గాజుల ముఖేష్ గౌడ్, బోట్ల అనిత, కస్తూరి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరగాలి

అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటు (రేషనలైజేషన్) ప్రక్రియ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి పాఠశాలలో అవసరమైన మేరకు ఉపాధ్యాయుల కేటాయింపు చేపడతామని తెలిపారు. సర్దుబాటు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు, సీనియారిటీ, విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, 15 మండలాల విద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి కల్పించేందుకే స్టిచ్చింగ్ సెంటర్



ప్రజాపక్షం / సిర్పూర్ (టి) : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సిర్పూర్ (టి) ఆదర్శ మండల సమాఖ్యలో ఏర్పాటు చేసిన స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026–27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌లను మహిళలతో కుట్టించడం ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. మన మహిళలు కుట్టిన యూనిఫామ్ మన పిల్లల గర్వకారణం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపిడిఒ కోట ప్రసాద్, సర్పంచ్ ఒడ్డెటి నాగమణి, ఎపిఎం మహేష్, ఆదర్శ మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, మండల సమాఖ్య ప్రతినిధులు, సిబ్బంది, మహిళా టైలర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ప్రజాపక్షం / లక్షెట్టిపేట : పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎల్లారం సర్పంచ్ గోడిశల రాజేష్ అన్నారు. లక్షెట్టిపేట మండలంలోని ఎల్లారం ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అలాగే పాఠశాల అవసరాల నిమిత్తం రెండు ఫ్యాన్లు, ఒక ర్యాక్, వాటర్ కూల్ క్యాన్‌ను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయురాలు ఉమ, ఉపాధ్యాయుడు సూర్యనారాయణ, ఇన్‌స్ట్రక్టర్ జ్యోతి, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్త మమత, ఎర్ర చంద్రమౌళి, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ఉండాలి

ప్రజాపక్షం / లక్షెట్టిపేట : గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లక్షెట్టిపేటలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ప్రజాపక్షం / వాంకిడి : మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ చునర్కర్ సతీష్ (సోను) సూచించారు. మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళల ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం ఎంపిడిఒతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలోని వసతులను పరిశీలించి శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళా సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలకమని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళల ఉపాధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సింగిల్ విండో చైర్మన్ జాబిరే పెంటయ్య, ఉపసర్పంచ్ దీపక్ ముండే, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు వసతులు కల్పించాలి

ప్రజాపక్షం / వాంకిడి : పాఠశాలలో విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ చునర్కర్ సతీష్ (సోను) సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థినుల సంక్షేమం మెరుగుపడేలా నిరంతరం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, సింగిల్ విండో చైర్మన్ జాబిరే పెంటూ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

ప్రజాపక్షం / బెల్లంపల్లి : శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించారు. గురువారం బెల్లంపల్లి సబ్ డివిజనల్ (ఎసిపి) కార్యాలయాన్ని ఆయన వార్షిక తనిఖీ చేశారు. రౌడీయిజానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం

మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి

ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలే తెలంగాణకు శాశ్వత మార్గదర్శకమని క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి అన్నారు. జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, ప్రభాకర్, శశి కుమార్, సంధ్య, స్వర్ణలత, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వీపర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం / కౌటాల : కౌటాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో (కెజిబివి) ఒక స్వీపర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి గోడం నానాజీ తెలిపారు. ఈ నెల 11వ తేదీ లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి, 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొన్నారు.

## మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యం

ప్రజాపక్షం / కౌటాల : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు కుట్టు పనిలో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం తెలిపారు. పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌటాల మండల కేంద్రంలోని సూర్య చంద్ర మండల సమాఖ్యలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే మన లక్ష్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు.

## ప్రమాదానికి గురైన బాలుడిని ప్రభుత్వమే ఆదుకోవాలి

ప్రజాపక్షం/నిజాంపేట్ : ప్రమాదంలో గాయపడిన బాలుడిని ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన నెంటూరి ముఖేష్ గౌడ్ ఇటీవల రామాయంపేట సమీపంలోని ఎన్‌హెచ్ 44 పై జరిగిన లారీఆటో ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స అనంతరం వైద్యులు బాలుడు పూర్తిగా కోలుకునేందుకు 40 నుండి 50 రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రమాదంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని బాలుడి వైద్యం కూడా పూర్తిగా నయమయ్యే విధంగా ప్రభుత్వమే చూడాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఎరువుల యాప్పై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/పెంబి :** పెంబి మండలం వెంకం పోచంపాడ్లో కేంద్ర ప్రభుత్వ నూతన ఎరువుల యాప్పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమీపంలోని ఎరువుల లభ్యత, నిల్వలను సులభంగా తెలుసుకోవచ్చని ఖానాపూర్ ఏడీఏ సుజాత పేర్కొన్నారు. రైతులు అధికారిక మార్గాల్లోనే ఎరువులను కొనుగోలు చేసి రసీదులు దాచుకోవాలని పెంబి ఎంఏఓ నవీన్ నాయక్ సూచించారు. ఏఈఓ జగదీశ్వర్ యాప్ పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని కౌట (బి) గ్రామంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాల నిర్వహించారు. నవజాత శిశువుల ఆరోగ్యం,శారీరక,మానసిక వికాసానికి తల్లిపాలు ఎంతో కీలకమని తెలిపారు.బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని స్పష్టం చేశారు.రోగనిరోధక శక్తిని అందిస్తాయన్నారు.ఏ యన్.యం. చంద్రకళ,అంగన్వాడి టీచర్ శాంతా,శ్రీ అనిత,ఆశ వర్కర్ సరస్వతి,అంబికా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అతివేగంగా వెళ్లడంతో ట్రాక్టర్ బోల్తా ఒకరి మృతి

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామం నుండి ఇటుక లోడుతో బిలోని వెళ్లే మార్గంలో ట్రాక్టర్ అతివేగంతో వెళ్లడంతో మూలమలుపు వద్ద ట్రాక్టర్ బోర్ల పడి ట్రాక్టర్లో ఉన్న కూలి బోకర్ తాలూకా సమతా నగర్ గ్రామానికి చెందిన నితిన్ వెంకట్ (23) అక్కడికక్కడే ట్రాక్టర్ బోల్తా పడడంతో మృతి చెందారు.ఎస్సై ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతామని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి జన్మదిన వేడుకలను లోకేశ్వరం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు మండల నాయకులు తెలుపుకున్నారు.మండల అధ్యక్షులు ముత్త గౌడ్,కపిల్ లలిత భోజన్న,సుధీర్ రెడ్డి ,బచ్చన్న , తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయి బిజెపి లడాయి లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఫీజు బకాయిల సమస్యను తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, నిర్మల్ జిల్లాలో ఫీజు బకాయి బీజేపీ లడాయి – లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.డిగ్రీ కళాశాలలను సందర్శించి,విద్యార్థుల నుంచి ఫీజు బకాయిల సమస్య పరిష్కారానికి మద్దతుగా సంతకాలను సేకరించారు. దొడ్డికింది నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు సూరజ్ నాయక్, సాత్విక్, నాయకులు కందుల హరీష్, వెంకటేష్, దీక్షిత్, అనిల్,శ్రీకాంత్, మధు,ప్రణయ్,నాగరాజు,పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో సర్వసభ్య సమావేశం




**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ దయానంద్ మరియు ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని జరుపుకొని ఆయన చేసిన తెలంగాణకు సేవలను కొనియాడారు. కార్యక్రమం అనంతరం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులతో ఎంపీడీవో రామకృష్ణ మరియు ఎంపీ ఓ సొలమన్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంతో రైతులు జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫామ్ పండ్స్ చేనులో నిర్మించుకోవాలని ఇంటి ముందర ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని 6000 నుండి 12000 వరకు ఇంకుడు గుంత నిర్మాణంకు డబ్బులు వస్తాయని నీటి నిల్వ చేయడానికి ప్రతి ఒకరు సహకరించాలని ఇంకుడు గుంత నిర్మించుకోవాలని తెలిపారు .గ్రామాల్లో వీధీ దీపాలు అమర్చడం జరిగిందని తెలిపారు.అలాగే వైద్య సిబ్బంది మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఆయా గ్రామాల ప్రజలు ఇంటి ముందర నీటి నిల్వ ఉంచుకోకూడదని చెత్తాచెదారం లాంటివి ఉంచకుండా శుభ్రతలు పాటించాలని ఆహారం పట్ల శుభ్రత పట్ల పలు సూచనలు తెలిపారు.అలాగే సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి అధికారులకు వెల్లడించారు. ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల సర్పంచులు గ్రామాల్లో ఉన్న సమస్యలు వే ను వెంటనే పరిష్కరించుకోవాలని తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.ఎమ్మార్వో సూర్యారావు సర్పంచుల సంఘం అధ్యక్షులు భుజంగరావు,పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,ఆయా గ్రామాల సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణానికి రూ. కోటి యాభై లక్షల రూపాయల నిధులు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ప్రజా పక్షం/బైంసా :** ముధోల్ నియోజకవర్గం లో ఆలయాల నిర్మాణానికి కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ సైతం పూర్తి అయినట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ సైతం పూర్తి కావడం జరిగిందని పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.ముధోల్ మండలంలోని జగదాంబ సేవాలాల్ టెంపుల్ ఎడ్ బిడ్ తండాకు 22 లక్షల 14,311 రూపాయల నిధులు,కుబీర్ మండల కేంద్రం లోని హనుమాన్ టెంపుల్ కు 8,28,494 నిధులు,బాసర మండలంలోని దోడాపూర్ గ్రామంలో మహాదేవ్ మందిర కళ్యాణ మండపానికి 22 లక్షల 75 వేల రూపాయల నిధులు,నర్సాపూర్ మండలం లోని గొల్లమాడ బీరప్ప ఆలయ పునర్ని ర్మాణానికి 18 లక్షల 33 వేల రూపాయల నిధులు,తానూర్ మండలంలోని హంగిర్గా గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి 32 లక్షల 71,963 రూపాయల నిధుల తో పనులు దక్కించుకోవడం జరిగిందన్నారు.గ్రామ ప్రజల ఆలయాల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని సంబంధిత శాఖ మంత్రి విన్నవించడంతో నిధులు ఇచ్చారన్నారు.

## కాగితరహిత విధానంలోనే ఐఎఫ్ఎంఎస్ బిల్లులు సమర్పించాలి

### జిల్లా ఖజానా అధికారి సరోజ



**ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కాగిత రహిత విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ఎంఎస్ ద్వారా పేపర్లెస్ బిల్లుల సమర్పణ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని జిల్లా ఖజానా అధికారి సరోజ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధిన బిల్లులన్నిటినీ ఆగస్ట్ 15 వ తేదీ నుండి ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలని ఆమె వివరించారు. ఈ విధానం అన్ని ప్రభుత్వ శాఖలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. జిల్లా లోని అందరూ డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్స్ ఇకపై బిల్లులను ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలన్నారు. బిల్లులతో పాటు అవసరమైన స్కాన్ చేసిన ఆధార పత్రాలను తప్పనిసరిగా జత చేయాలి అని తెలిపారు. సమర్పించే పత్రాలన్నీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000 ప్రకారం చెల్లుబాటు అయ్యే డిజిటల్ సంతకంతో ధృవీకరించాలని పేర్కొన్నారు.15 ఆగస్టు 2026 నుంచి ట్రెజరీ కార్యాలయాలకు హార్డ్ కాపీ బిల్లులను (కాగిత రూపంలో) సమర్పించరాదని వివరించారు. జిల్లా లోని అన్ని ఉపకోశాధికారి కార్యాలయ అధికారులు (ఎస్టీవో) తమ పరిధిలోని అన్ని కార్యాలయాలకు ఈ ఆదేశాలను తెలియజేసి అమలు చేయాలి అని ఆదేశించారు. ద్వారా బిల్లుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించబడుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# దిలావర్పూర్లో కొలువుదీరిన ఆధార్ సెంటర్!




**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** ప్రజా సమస్యలపై ప్రజాపక్షం దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు శరవేగంగా స్పందించారు. గత రెండేళ్లుగా మండల కేంద్రంలో ఆధార్,మీసేవ సేవలు లేక స్థానిక ప్రజలు పడుతున్న అవస్థలను కళ్లకు కడుతూ రెండు ఏండ్లుగా ప్రజలు ఆధార్ సెంటర్ లేక ఇబ్బందుల పాలు అనే శీర్షికతో ప్రచురితమైన వార్తా కథనం అధికారుల్లో స్పష్టమైన చలనం తెచ్చింది.పత్రికా కథనానికి తక్షణమే స్పందించిన అధికారులు దిలావర్పూర్ మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ ఆఫీస్) ప్రాంగణంలోనే నూతన ఆధార్ సెంటర్ను పునర్ ప్రారంభించారు. అయితే గురువారం రోజు తహసిల్దార్ పరిశీలించారు.గతంలో చిన్నపాటి ఆధార్ దిద్దుబాట్లు, కొత్త కార్డు, రేషన్ కార్డులు లేదా ధృవీకరణ పత్రాల కోసం ప్రజలు, విద్యార్థులు, వయోవృద్ధులు నిర్మల్ పట్టణానికి వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల ప్రయాణ ఖర్చులతో పాటు రోజంతా సమయం వృథా అయ్యేది.మండల పరిషత్ కార్యాలయానికే ఆధార్ సెంటర్ రావడంతో ప్రజల రవాణా భారం, సమయం ఆదా కానున్నాయి.సొంత మండల కేంద్రంలోనే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో దిలావర్పూర్ మండల ప్రజలు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యను బలంగా వెలికితీసి పరిష్కారానికి కృషి చేసిన ప్రజాపక్షం పత్రికకు, కథనం రాగానే త్వరితగతిన చర్యలు చేపట్టి సెంటర్ ఏర్పాటు చేసిన అధికారులకు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గండి రామన్న దత్త సాయి ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నూతనంగా నియమితులైన గండి రామన్న దత్త సాయి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టే శేఖర్, ధర్మకర్త ఆకుల నర్సయ్యలను గురువారం స్థానిక ఆలయంలో శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులు చిట్యాల చిన్నయ్య, గుమ్ముల అశోక్, దాంజేవార్ శ్రీనివాస్,లక్కాకుల నరహరి, గోవర్ధన్, భూషణ్, నారాయణ,కటారి బాలరాజు,నరేందర్,పాల్గొన్నారు.

## లోకేశ్వరం పిహెచ్సిలో ఆకస్మిక తనిఖీ

### డిప్యూటీ డిఎంహెచ్ఒ

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బైంసా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ఆకాష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు.మండల ప్రజలకు అందుకున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలం వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రజలకు మెరుగైన వైద్యం మరియు సేవలు అందించాలని ఆహార సూచనలు చూచి శుభ్రత పై అవగాహన కల్పించారు. ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఎంఎల్ హెచ్పి వంశీ ,స్టాఫ్ నర్సు సీమ ,ఎం ఎన్ ఓ రమణ, వైద్య సిబ్బంది,పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన ఎఎస్పి

**ప్రజాపక్షం /కుంటాల :** పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి, సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని బైంసా ఏఎస్పీ సాయికిరణ్ పోలీసులకు సూచించారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,రిసెప్షన్,రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం వన మహోత్సవంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముధోల్లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి 72వ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన,ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడని ఆయన్ను కొనియాడారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, సెక్రటరీ బసీర్,పి ఎ సి ఎస్ చెర్మన్ సాయిరాం,మండల అధ్యక్షులు కిష్టయ్య,మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్,మాజీ పి ఎ సి ఎస్ చెర్మన్ సురేందర్ రెడ్డి,సర్పంచ్ లు షబానా ఎజాజ్ ఉద్దీన్ సర్వేష్,జై శ్రీ కాంత్ రావు, రుచిత దిగంబర్,మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు మాక్దూమ్,మాజీ సర్పంచ్ లు రామ్ రెడ్డి, సాయినాథ్,గౌతమ్,నాయకులు నాగేష్,సంజు,విట్టల్ కాంబ్లె,వంశీ,విట్టల్,విశ్వంబర్,సాయినాథ్, బాబు,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలంలోని పరిమండల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం–2లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి,తల్లిపాలు,పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సూపర్వైజర్ రజనీదేవి మాట్లాడుతూ శిశువులకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,అనంతరం తల్లిపాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు.తల్లులు శిశు సంరక్షణలో పాటించాల్సిన జాగ్రత్తలపై వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రసాద బర్కం, ఏఎన్ఎంలు సునీత, శోభ, హెల్త్ సూపర్వైజర్ రమణారెడ్డి,గ్రామ ప్రజాప్రతినిధులు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం /దండేపల్లి :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో గురువారం దండేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామమని పేర్కొంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. బద్రి, సంతోష్, సత్యనారాయణ, సత్యం, వెంకటేష్, కరుణాచారీ, శ్రీనివాస్, రవి, క్వాజా మైనుద్దీన్ పాల్గొన్నారు.

**జన్నారం :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు యశోద గురవయ్య, మండల అధ్యక్షులు వేయిగండ్ల రవి, ప్రధాన కార్యదర్శి బండోజు లక్ష్మీ నరసయ్య, కోశాధికారి నాయకులు కట్ట వెంకటేష్, వీరాచారి, అజయ్, ఉప్పుల శ్రీను పాల్గొన్నారు.



**ఆసిఫాబాద్ :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, అధికారులు దాసరి వేణు, నదీమ్, అంబాజీ, బిక్షపతి, దత్తారావు తదితరులు పాల్గొన్నారు.




**వాంకిడి :** తన పాటలు, కళారూపాల ద్వారా అణగారిన వర్గాల ప్రజల్లో చైతన్యం నింపి, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు గద్దర్ అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ కొనియాడారు. వాంకిడి మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో గురువారం భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గద్దర్ 3వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వర్షవాస్ కమిటీ అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, నాయకులు దుర్గం లహుజి శ్యామ్‌రావు, రాజేశ్వర్ ఉప్రే, దుర్గం దీపక్, నాగ్‌సేన్ ఉప్రే, విఠల్ చునార్కార్, శ్రీనివాస్, ధర్మా, దుర్గం యేశ్వాంత్ పాల్గొన్నారు.

**పెంచికలపేట్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తహసీల్దార్ రవీందర్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, విద్యారంగానికి జయ



శంకర్ చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్ భక్తు రాంచందర్, ఎపిఎం తుకారాం, సీసీ లక్ష్మీనారాయణ, ఆర్ఐ రాజేశ్వర్, జూనియర్ అసిస్టెంట్ చిన్ను, హౌసింగ్ ఏఈ అక్షిత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




**కాసిపేట :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధనౌక గద్దర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని మండల జెఎసి కన్వీనర్ సిలోజి మురళి, పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు అన్నారు. తన ఆట, పాటలతో ప్రజల్లో చైతన్యం నింపి తెలంగాణ ఉద్యమానికి గద్దర్ ఊపిరిగా నిలిచారని తెలిపారు. ప్రజల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన గద్దర్ సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య వేదిక ముఖ్య సలహాదారు మద్దివేని చిన్న భీమయ్య, నాయకులు పోషన్న, సిరాజ్ ఖాన్, కరీం, పట్టెం రాజేశం పాల్గొన్నారు.

**కౌటాల :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కన్నెపల్లి సర్పంచ్ మోర్లె పార్వతి అన్నారు. కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ మోర్లె సమత, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**నస్పూర్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆర్థికవేత్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు గురువారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పురపాలక సంఘం మరియు వివిధ సంఘాల ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కలెక్టరేట్‌లో ఘన నివాళి :** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పరితపించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియా



డారు. అధికారులంతా సమిష్టి కృషితో బంగారు తెలంగాణను అభివృద్ధి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఎస్సీ కార్పొరేషన్ శంకర్, డిఈఓ భోజన్న, ఖజానా అధికారి సరోజ, రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు :** నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. డీఎస్పీ శ్రీనివాస్, అలీ, మల్లారెడ్డి, సీఐలు కృష్ణ, సత్యనారాయణ, సమ్మయ్య, మల్లేష్, ఆర్ఐలు రామకృష్ణ, శ్రీపాల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో జయంతి :** నిర్మల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి జయశంకర్ గారికి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన బాటలోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రవిబాబు, మేనేజర్ మారుతి, ఏఈ శేఖర్, పర్యావరణ అధికారి రజిని, కౌన్సిలర్లు పాల్గొన్నారు.తెలంగాణ ప్రజా జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఛైర్మన్ ఆరేపల్లి విజయ్ కుమార్, తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు వాజిద్ అహ్మద్ ఖాన్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులు రాంచందర్ రెడ్డి, అజయ్, గణేష్, ఆత్మరామ్, దినేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ రూరల్ :** తెలంగాణ సిద్ధాంతకర్త,ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్య,తెలంగాణ సమాజ అభివృద్ధి,ఆత్మగౌరవం కోసం ఆయన సేవలు అమూల్యమైనవని,విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య ఉదారతతో విద్యార్థుల ప్రాజెక్టు పనుల కోసం చార్టులు,కలర్ పేపర్లు,ఇతర సామాగ్రిని 7వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.విద్యార్థుల కోసం రూ.2 వేలు వెచ్చించి విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించిన తెలుగు ఉపాధ్యాయుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.తొంటి శంకర్,షేక్ ఇమ్రాన్,శోభారాణి,బోనగిరి నరేందర్,సయ్యద్ ఫరాజ్,షఫీ,లక్ష్మణ్ రావు,రవి, విజయకుమార్ లు పాల్గొన్నారు.

**బోథ్ :** తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త, మహోన్నత మేధావి, ఉద్యమ తాత్వికుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఆయన కలలు కన్న స్వప్నాన్ని భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంలో సాకారం చేశారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా జయశంకర్ చూపిన మార్గంలోనే బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ముందుకు సాగుతుందని,ఆయన ఆశయాల సాధనే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి,మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సర్పంచులు సుధీర్ రెడ్డి,రాజు,రవీందర్,బాబులాల్,సంజీవ్,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలుక రాజు,విడిసి చైర్మన్ పోతన్న,మెడిచేల్మా ప్రవీణ్,రమణ రెడ్డి,బత్తుల రమేష్, గంగమల్లు,సంజీవ్,సందీప్,సుజీల్ తో పాటు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



**మందమర్రి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన కృషి, మార్గదర్శకత్వం ఎంతో గొప్పవని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియా జిఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి, తెలంగాణ భావజాలాన్ని రగిలించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, డిజిఎమ్ పర్సనల్ సిహెచ్. అశోక్, సీనియర్ పిఓ సత్యనారాయణ, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

